


**అధ్యక్షులు**
**హెన్రి బి. ఐరింగ్ చే**
ప్రథమ అధ్యక్షత్వములోని
ప్రథమ సలహాదారు

# ప్రార్థన చేయుటకు వారిని ప్రోత్సహించుము

నేను చిన్న పిల్లవానిగా ఉన్నప్పుడు, నా తల్లిదండ్రులు ప్రార్థన చేయుటను ఉదాహరణతో నాకు బోధించారు. నాకు దూరంగా ఉన్న పరలోకపు తండ్రి యొక్క చిత్రము నా మనస్సులో ఉండుటతో నేను ప్రారంభించాను. నాకు జ్ఞానము వచ్చిన తరువాత, నా ప్రార్థనా అనుభవము మారినది. నా మనస్సులోని ఆ చిత్రము దగ్గరగా ఉన్న ఒక పరలోకపు తండ్రి, ఆయన అత్యంత కాంతితో నిండుకొనియున్నారు, మరియు ఆయన నన్ను సంపూర్ణముగా ఎరుగును.

మాంచెస్టర్ 1820, న్యూయార్క్ లో జోసఫ్ స్మిత్ ఆయన యొక్క అనుభవమును నివేదించుట నిజమైనదని నేను సాక్ష్యము పొందినప్పుడు నాలో ఆ మార్పు వచ్చినది.

సూర్యుని కన్నా అధిక ప్రకాశము గల వెలుగు స్తంభమునొకదానిని సరిగ్గా నాతలమీదుగా చూచితిని అది నాపై పడువరకూ క్రమముగా దిగి వచ్చెను.

"అది అగుపించిన వెంటనే నన్ను బంధించిన శత్రువు నుండి నేను విడిపించబడినట్లు కనుగొంటిని. ఆ వెలుగు నాపై ఆగినప్పుడు మహిమతో నిండిన ఇద్దరు వ్యక్తులను నేను చూచితిని. వారి ప్రకాశము మరియు మహిమ వర్ణనకు అతీతమైనవి. వారు నాకు పైగా గాలిలో నిలచి యుండెను. వారిలో ఒకరు నన్ను పేరుతో పిలిచి, నాతో మాట్లాడెను మరియు మరొకరిని సూచించుచూ ఈయన నాప్రియ కుమారుడు. ఈయనను ఆలకించుమని చెప్పెను. (జోసఫ్ స్మిత్—చరిత్ర 1:16–17).

ఆ అందమైన వసంతపు రోజున పరలోకపు తండ్రి ఆ వనములో ఉన్నారు. ఆయన జోసఫ్‌ను పేరుపెట్టి పిలిచారు. మరియు ఆయన ప్రపంచము యొక్క పునరుత్థానము చెందిన రక్షకుని ఆయన యొక్క "ప్రియమైన కుమారుడు" గా పరిచయము చేసారు. మీరు ఎక్కడైననూ మరియు ఎప్పుడైననూ ప్రార్థన చేసిన యెడల, ఆ మహిమకరమైన అనుభవము యొక్క సత్యతను గూర్చిన మీ సాక్ష్యము మిమ్మును దీవించును.

మనము ప్రార్థన చేయుచున్న తండ్రి ఒక మహిమగల తండ్రి ఆయన తన ప్రియమైన కుమారుని ద్వారా ప్రపంచములను సృష్టించెను. ఆయన సమక్షములో ప్రార్థన చేయబడినట్లుగా జోసఫ్ యొక్క ప్రార్థనను ఏ విధముగా ఆయన స్పష్టముగా ఆలకించారో అదే విధముగా మన ప్రార్థనను ఆలకించును. ఆయన మనలను సంపూర్ణముగా ప్రేమించుచున్నారు ఏలయనగా ఆయన కుమారుడిని మనకు రక్షకునిగా ఇచ్చారు. ఆ బహుమతిచే మనము శాశ్వత మరియు నిత్యజీవమును పొందుటకు సాధ్యపడునట్లు ఆయన చేసెను. ఈ జీవితములో తరచుగా ఆయనతో మనము మాట్లాడుటకు అవకాశమిచ్చెను, మరియు ఆయన కుమారుని నామములో ప్రార్థన చేయులాగున మనకు ఆయన అవకాశమిచ్చెను.

యేసు క్రీస్తు యొక్క కడవరి దిన పరిశుద్ధుల సంఘములో యాజకత్వము ఉన్నవారికి ఒక పవిత్రమైన కార్యమున్నది అది "ప్రతీ సభ్యుని గృహమును దర్శించి, మరియు రహస్యమున మరియు ఉచ్చరణతో ప్రార్థన చేయుటకు ప్రోత్సహించవలెను" (సి మ ని 20:47; అవధారణ జోడించబడినది).

ఒకరిని ప్రార్థన చేయుటకు ప్రోత్సహించు విధానములు చాలా ఉన్నాయి. ఉదాహరణకు, దేవుడు మనలను ఎప్పుడూ ప్రార్థన చేయవలెనని ఆజ్ఞ ఇచ్చారని మనము సాక్ష్యము ఇవ్వవచ్చును, లేక లేఖనముల నుండి ఉదాహరణములు మనము వర్ణించవచ్చును మరియు కృతజ్ఞత యొక్క, విన్నపముల యొక్క, మరియు విచారణ యొక్క ప్రార్థనల దీవెనల యొక్క మన అనుభవముల నుండి మనము సాక్ష్యము ఇవ్వవచ్చును. ఒక రకముగా, పరలోకపు తండ్రి నా ప్రార్థనలకు జవాబు ఇచ్చుచున్నాడని నాకు తెలుసునని నేను సాక్ష్యమివ్వవచ్చును. నా మనస్సులో వచ్చిన వాక్యముల నుండి నేను నిర్దేశమును మరియు ఓదార్పును పొందితిని, మరియు ఆ వాక్యములు దేవుని నుండి ఆత్మ ద్వారా వచ్చినవని నాకు తెలుసును.

ప్రవక్తయైన జోసఫ్ స్మిత్‌నకు అటువంటి అనుభవములు ఉన్నవి; మరియు మీకు కూడా ఉండవచ్చును. హృదయపూర్వక ప్రార్థన చే ఆయన ఈ జవాబును పొందారు:

"నా కుమారుడా, నీ ఆత్మకు శాంతి కలుగును గాక; నీ యొక్క కష్టములు మరియు నీ యొక్క బాధలు ఉండును కానీ క్రొద్ది కాలము మాత్రమే;

"మరియు అప్పుడు, నీవు అంతము వరకు సహించిన యెడల, దేవుడు నిన్ను ఘనమైన ఉన్నత స్థానములో ఉంచును" (సి మ ని 121:7–8).

అదిగొప్ప ఆపదలో ఉన్న ఒక విశ్వాసవంతుడైన కుమారుడికి ప్రియమైన తండ్రి యొక్క బయల్పాటు. దేవుని యొక్క ప్రతీ బిడ్డ ఆయనతో ప్రార్థనలో మాట్లాడవచ్చును.

దేవుని యొక్క ఏ ఆజ్ఞయైననూ ఆ ఆజ్ఞను పాటించిన యెడల దానిని గూర్చిన సాక్ష్యమును పొందుదుము (యోహాను 7:17 చూడుము). రహస్యముగా మరియు ఉచ్చరణతో మనము ఎప్పుడూ ప్రార్థన చేయుట అనునది ఒక నిజమైన ఆజ్ఞ. మీ బోధకునిగా మరియు మీ స్నేహితునిగా, నేను ప్రమాణము చేయునదేమనగా దేవుడు మీ ప్రార్థనలకు జవాబు ఇచ్చును మరియు అది పరిశుద్ధాత్మ యొక్క శక్తి చే, ఆయన నుండి జవాబులు వచ్చినవని మీకై మీరు తెలుసుకొందురు.

**ఈ సందేశము నుండి బోధన**

- "పాఠము యొక్క ముఖ్యమైన తాత్పర్యమును బలపరుచుట కొరకు చిత్రములు విలువైన పనిముట్లు" (*Teaching, No Greater Call* [1999], 176). జోసఫ్ స్మిత్ యొక్క చిత్రపటమును లేక మొదటి దర్శనము యొక్క జోసఫ్ స్మిత్‌కు ప్రార్థనతో ఉన్న అనుభవమును చర్చించుము. అధ్యక్షులు ఐరింగ్ చేసిన విధముగా మీరు "పరలోకపు తండ్రిని. . . దగ్గరగా ఉంచి," న యెడల మీ ప్రార్థనలు ఎంత ఎక్కువ అర్థవంతమగును?
- అధ్యక్షులు ఐరింగ్ సూచించినట్లు, ప్రార్థన గురించి మీ సాక్ష్యమును పంచుకొనుటకై ఆలోచించుము, ప్రార్థన వల్ల మీరు పొందిన దీవెనలను వివరించుము, లేక ప్రార్థన గురించి లేఖనములను పంచుకొనుము.

## యవ్వనస్తులు

# విశ్వాసము యొక్క నా ప్రార్థన

**ప్రిసిల్లా ఫారియాస్ డి లిమా చేత**

నేను 18 సంవత్సరముల వయస్సులో ఉన్నప్పుడు, ఒక గృహోపకరణాల దుకాణములో నేను అమ్మకపుదారిగా పనిచేసాను. నా పని సమయములు చాలా క్లిష్టముగా ఉండేవి. సోమవారం నుండి శనివారం వరకు నేను ఉదయము 8:00 నుండి రాత్రి 10:00 వరకు పని చేసేదానిని. నేను బాధపడేదానిని ఎందుకంటే నేను సంఘ కార్యకలాపములు మరియు ఇన్సిటిట్యూటు లో పాల్గొనలేకపోయేదానిని.

నేను సంఘ కార్యకలాపములు మరియు ఇన్‌స్టిట్యూటునకు వెళ్ళులాగున శనివారములు నేను పనిచేయకుండా ఉండే ఉద్యోగము నేను పొందుటకు సహాయము చేయమని ఎంతో విశ్వాసముతో నేను పరలోకపు తండ్రికి ప్రార్థన చేయుట మొదలు పెట్టితిని.

పనిలో నేను ఒక రోజు ఒకతనికి సహాయము చేయుచున్నాను. మేము మాట్లాడుకొనుట మొదలు పెట్టితిమి, మరియు అతడు ఒక పెద్ద బ్యాంకులో పని చేసితినని చెప్పెను. ఆ వ్యాపారములో ఒక ఉద్యోగము కొరకు నేను ఏ విధముగా అర్హత పొందగలను అని అడిగితిని. అతడు తన పేరు మరియు టెలిఫోను నెంబరు

నాకు ఇచ్చారు మరియు నేను పనిని భర్తీ చేయువానికి ఫోను చేసి మరియు అతడు నాకు తెలుసునని చెప్పమని నాకు చెప్పెను. నేను బ్యాంకునకు వెళ్ళి అవసరమగు పరీక్షలు వ్రాసితిని. నేను ఉత్తీర్ణత పొందితిని మరియు సోమవారము నుండి శుక్రవారము వరకు రోజుకు ఆరు గంటలు పని చేయుట మొదలు పెట్టితిని, మునుపటి మీద మూడింతలు ఎక్కువ సంపాదిస్తున్నాను.

నాకు తెలుసు ఆయనను మొదట పెట్టవలెననే కోరిక మనకు ఉన్నయెడల దేవుడు మనకు దారి చూపుతాడు. ఆయన నాకు ఈ రోజుకీ కూడా దారి చూపుతున్నాడు. ప్రార్థన యొక్క నియమము నిజమైనదని నాకు తెలుసు.

© 2012 by Intellectual Reserve, Inc. అన్ని హక్కులూ కలిగియున్నది. భారతదేశంలో ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/11. అనువాద ఆమోదము: 6/11. Translation of *First Presidency Message, February 2012* యొక్క అనువాదము, Telugu 10362 421

# కుటుంబ జీవనము యొక్క సంరక్షకులు

ఈ ముఖ్యమైన దానిని అధ్యయనము చేయుము, తగిన విధముగా మీరు దర్శించి సహోదరీలతో చర్చించుము. మీ సహోదరీలను బలపరచునట్లుగా సహాయపడుటకు మరియు ఉపశమన సమాజమును మీ జీవితములో ఉత్సాహిక భాగముగా చేయుటకు ప్రశ్నలను ఉపయోగించుము.

విశ్వాసము, కుటుంబము, ఉపశమనము

"మీరు కుటుంబ జీవనము యొక్క సంరక్షకులు," అని అధ్యక్షులు గార్డెన్ బి. హింక్లీ (1910–2008) 1995 లో ఉపశమన సమాజపు సభలో "కుటుంబము: ప్రపంచమునకు ఒక ప్రకటన" ను ప్రవేశపెట్టినప్పుడు అన్నారు. "మీరు బిడ్డల యొక్క అధికారులు. మీరు వారికి పోషణనిచ్చుదురు మరియు వారిలో వారి జీవితముల యొక్క అలవాట్లను నియమించుదురు. దేవుని యొక్క కుమారులు మరియు కుమార్తెలుకు పోషణనిచ్చుట కంటే మరియే పని దైవత్వమునకు మరింత దగ్గరగా రాదు."[1]

దాదాపు 17 సంవత్సరములుగా ఈ ప్రకటన మన ప్రస్తుత పరిస్థితులు ఏవైనప్పటికినీ మన అత్యంత ప్రాముఖ్యమైన బాధ్యత కుటుంబములను మరియు గృహములను బలపరుచుకొనుట మధ్యనున్నది అని నొక్కి చెప్పుచున్నది. అధ్యక్షులు హింక్లీ ఈ ప్రకటన మొదటిసారిగా చదివినప్పుడు బార్‌బారా థామస్, ఉపశమన సమాజపు రెండవ సలహాదారి సాల్ట్ లేక్ టెబర్నాకెల్ వద్ద ఉన్నారు. "అది ఒక గొప్ప తరుణము," అని ఆమె గుర్తుతెచ్చుకొన్నారు. "ఆ సందేశము యొక్క ప్రాధాన్యతను నేను గుర్తించితిని. 'ఇది తల్లిదండ్రుల కొరకు ఒక గొప్ప మార్గదర్శకం, అని నేను ఆలోచించితినని గుర్తించితిని. ఇది తల్లిదండ్రులకు కూడా ఒక పెద్ద బాధ్యత'. నేను వివాహము చేసుకొనలేదు గనుక మరియు నాకు పిల్లలు లేరు గనుక ఇది నాకు నిజముగా సంబంధించినది కాదు అని ఒక్క క్షణం ఆలోచించితిని. కాని ఇది నాకు తప్పక సంబంధించినదని నేను త్వరగా ఆలోచించితిని. నేను ఒక కుటుంబ సభ్యురాలిని. నేను ఒక కుమార్తెను, ఒక సహోదరీను, ఒక పినతల్లిని, ఒక బంధువును, ఒక తోబుట్టువును మరియు ఒక మనువరాలును. నాకు కూడా బాధ్యతలు మరియు దీవెనలు ఉన్నవి ఎందుకనగా నేను ఒక కుటుంబ సభ్యురాలిని మరియు ఇతర కుటుంబములను బలపరుచుటకు సహాయము చేయుట నా బాధ్యత.

అదృష్టవశాత్తూ, మన ప్రయత్నములలో మనము ఒంటరిగా విడువబడిలేము. "ఒక గొప్ప సహాయము," క్రీస్తు యొక్క సిద్ధాంతములు తెలుసుకొని మరియు వెంబడించి మరియు సహాయము కొరకు ఆయన మీద ఆధారపడిన యెడల మనకు బలపడుచున్న కుటుంబములు ఉండును"[2] అని సహోదరి థామ్‌సన్ చెప్పిరి.

### *మన చరిత్ర నుండి*

"ఉపశమన సమాజపు నాలుగవ ప్రధాన అధ్యక్షురాలిగా (1901 నుండి 1910 వరకు) సహోదరి బాత్‌షిబా డబ్ల్యూ. స్మిత్ సేవ చేయుచున్నప్పుడు, ఆమె కుటుంబములు బలపరచబడవలసిన అవసరము చూసెను, మరియు అందువలన ఆమె ఉపశమన సమాజపు సహోదరీల కొరకు తల్లి చదువు పాఠములను ఏర్పరచెను. వివాహము పై సలహా, ప్రసూతి పూర్వపు జాగ్రత్తలు, మరియు బిడ్డల పెంపకము యొక్క పాఠములు కూడా ఉన్నవి. గృహములలో ఉపశమన సజమాజ సహాయపు స్త్రీల యొక్క పాత్రలు అని అధ్యక్షులు జోసఫ్ ఎఫ్. స్మిత్ యొక్క బోధనలను ఈ పాఠములు ఆదరువుచేయుచున్నవి.

"'ఎక్కడైతే కుటుంబమును గూర్చిన, కుటుంబము యొక్క బాధ్యతలను గూర్చి భార్యాభర్తల మధ్య మరియు తల్లిదండ్రుల మరియు బిడ్డల మధ్య ఉండవలసిన విధులకు సంబంధించి, ఉండవలసిన మరియు న్యాయబద్ధముగా ఉండునటువంటి విధులపై అవగాహన కొదవగా ఉండునో లేక కనీసము అసంపూర్ణమైన జ్ఞానము ఉండునో, అక్కడ ఈ సంస్థ ఉండును, లేక అతి సమీపములో ఉండును, మరియు ఈ సంస్థకు చెందిన సహజమైన మాన్యములు మరియు ప్రేరేపణచేత మరియు నిర్దేశముతో ఆ ముఖ్యమైన బాధ్యతలకొరకు వారు సిద్ధముగా మరియు తయారుగా చేయబడుదురు.'"[3]

**వివరణలు**

1. గార్డన్ బి. హింక్లీ, “Stand Strong against the Wiles of the World,” ఎన్‌సైన్, నవంబరు. 1995. 101.
2. బార్‌బారా థామ్‌సన్, “I Will Strengthen Thee; I Will Help Thee,” లయహోనా మరియు ఎన్‌సైన్, నవంబరు. 2007, 117.
3. నా రాజ్యములోని కుమార్తెలు: ఉపశమన సమాజము యొక్క కార్యము మరియు చరిత్ర (2011), 153.

## *లేఖనములు నుండి*

సామెతలు 22:6; 1 నీఫై 1:1; 2 నీఫై 25:26; ఆల్మా 56:46–48; సిద్ధాంతము మరియు నిబంధనలు 93:40

## *నేనేమి చేయగలను?*

**1.** కుటుంబములను బలపరచుటలో నేను కావలికాయు నా సహోదరీలకు ఏవిధంగా నేను సహాయము చేయగలను?

**2.** నా కుటుంబములో నేను నీతిగల ప్రభావముగా ఏవిధముగా ఉండగలను.

మరింత సమాచారం కోసం www.reliefsociety.lds.org చూడుము.

© 2011 by Intellectual Reserve, Inc. అన్ని హక్కులూ కలిగియున్నది. భారతదేశంలో ముద్రించబడినది.

ఆంగ్ల ఆమోదము: 6/11. అనువాద ఆమోదము: 6/11. Translation of *Visiting Teaching Message, February 2012* యొక్క అనువాదము, Telugu. 10362 421